## 31వరకు సర్వే పూర్తి చేయాలి

సర్వే చేస్తున్న తీరును తెలుసుకుంటున్న అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తా

**మేడ్చల్, డిసెంబరు 19:** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను గురువారం అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తా పరిశీలించారు. మున్సిపాలిటీ పరిధిలోని 7, 8 వార్డుల్లో అడిషనల్ కలెక్టర్ పర్యటించి, పకడ్బందీగా సర్వే చేయాలని సూచించారు. దరఖాస్తుదారులు సరియైన సమాచారాన్ని సర్వేయర్లకు అందజేయాలన్నారు. సర్వేను ఈనెల 31వ తేదీ వరకు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహ రెడ్డి, కమిషనర్ నాగిరెడ్డి, కౌన్సిలర్ నడికొప్పు నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఆందోళన

శ్రీనిధి ఇంజినీరింగ్ కళాశాల ఎదుట ఆందోళన చేస్తున్న విద్యార్థులు

**ఘట్‌కేసర్,డిసెంబర్19:** పోచారం మున్సిపాలిటీ శ్రీనిధి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం గురువారం ఆందోళన చేపట్టారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ రాని విద్యార్థులకు హాల్‌టికెట్లు ఇవ్వకపోడంతో నాలుగో సంవత్సరం విద్యార్థులు, ఏబీవీపీ నాయకుడు శ్యామ్ ఆధ్వర్యంలో కళాశాల ఎదుట యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విద్యార్థులను పరీక్షలకు అనుమతించాలని డిమాండ్ చేశారు. ప్రిన్సిపాల్ శివారెడ్డి వివరణ ఇస్తూ కళాశాల చైర్మన్ అందుబాటులో లేరని, ఆయనతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పడంతో విద్యార్థులు ఆందోళనను విరమించారు.

## జీవన నైపుణ్యాలపై అవగాహన

**మేడ్చల్, డిసెంబరు 19:** ప్రభుత్వ పాఠశాలల్లోని బాలికల్లో ఆత్మ విశ్వాసం పెంపొందించడమే లక్ష్యంగా వాయిస్ 4 గర్ల్స్ అనే ఎన్జీవో సంస్థ కృషి చేస్తుంది. ఇందులో భాగంగా మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టాపూర్‌లో ఉన్న సామాజిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థినులకు 10 రోజుల శిబిరాన్ని సంస్థ గురువారం ప్రారంభించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లలిత మాట్లాడుతూ యుక్త వయస్సులో ఉన్న బాలికల్లో వచ్చే శారీరక మార్పులు, రుతుక్రమ ఆరోగ్యం, సాధికారిత, జీవన నైపుణ్యాలపై వాయిస్ ఫర్ గర్ల్స్ సంస్థ శిక్షణనిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ దుర్గా సత్యవతి, క్యాంప్ కో ఆర్డినేటర్ హైమావతి, ఫీల్డ్ కో ఆర్డినేటర్ వీర్ సంజన, కౌన్సిలర్ అనన్య పాల్గొన్నారు.

# జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

జిల్లా పంచాయతీ అధికారి చాంబర్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సీఐటీయూ నేతలు, జీకార్మికులు

**మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్ 19:** గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో పోరాటాలు ఉధృతం చేస్తామని సీఐటీయూ జిల్లా కోశాధికారి ఉన్ని కిషన్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా పంచాయతీ అధికారి ఛాంబర్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా పంచాయతీ అధికారికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, వేతనాలు పెంచి, జీఓ నంబర్ 51ని సవరించాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి, కేటగిరీల వారీగా వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే ఈనెల 27, 28వ తేదీల్లో సమ్మెను నిర్వహిస్తామని, అయిన ప్పటికీ ప్రభుత్వం పరిష్కరించకుంటే జనవరి 4 తరువాత నిరవధిక సమ్మెకు దిగుతామని తెలిపారు.ఈ కార్యక్ర మంలో సీఐటీయూ నేతలు శ్రీనివాస్, పోచయ్య, కృష్ణ, రమేష్, ప్రశాంత్, యాదయ్య, శ్రీను, రాజు, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## ఎన్ఎఫ్‌సీనగర్‌లోని బీ-1 పార్కు అభివృద్ధికి చర్యలు

పార్కును పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్, కమిషనర్ చంద్రశేఖర్

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 19:** ఎన్ఎఫ్‌సీనగర్ బీ-1పార్కులో వాకింగ్ ట్రాక్‌తో పాటు ఓపెన్ జిమ్ ను త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్, కమిషనర్ చంద్ర శేఖర్ తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధి ఎన్ఎఫ్‌సీనగర్ లోని బీ-1 కాలనీలో పార్కుల అభివృద్ధి ప్రశ్నార్థకం అనే శీర్షికన నమస్తే తెలంగాణ దిన పత్రికలో వచ్చి వార్త కథనానికి స్పందించిన చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్, కమిషనర్ చంద్రశేఖర్‌లో కలిసి గురువారం బీ-1 పార్కును పరిశీలించి వెంటనే అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే ఘట్‌కేసర్ బ్రిడ్జి పనులు సకాలంలో పూర్తి చేసేలా అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. స్థానిక కౌన్సిలర్ చందుపట్ల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రమేశ్, నాయకులు సోమయ్య, సుందర్ రావు, శ్రీకాంత్, బంగారు బాబు, లింగస్వామి, మహిళలు లక్ష్మి, రాధ, అంబుజం పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు పాలకవర్గం ఆమోదం

కౌన్సిలర్ బైరా హిమా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చైర్మన్,సభ్యులు.

**ఘట్‌కేసర్,డిసెంబర్19:** పోచారం మున్సిపాలిటీ సాధారణ సమావేశం చైర్మన్ బి.కొండల్‌రెడ్డి అధ్యక్షతన గురువారం కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలోరూ.5కోట్ల,45లక్షల అభివృద్ధి పనులకు సభ్యులు ఆమోదం తెలిపారు.సమావేశంలో ముందుగా అనారోగ్యంతో మృతి చెందిన 8వ వార్డు కౌన్సిలర్ బైరా హిమాకు సంతాపం తెలిపి నివాళులర్పించారు. పారిశుధ్య సిబ్బంది పనిముట్లు,సామగ్రి కొనుగోలు, స్వచ్ఛసర్వేక్షణ్, విలీనమై గ్రామాల సిబ్బంది వేతనాలు వంటి అవసరాలకు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. 2వ వార్డులోని శ్రీనిధి ఇంజినీరింగ్ కళాశాల,3వ వార్డులోని రాక్ ఉడ్ పాఠశాల టాక్స్ రీ అసెస్మెంట్ చేయాలని సమావేశంలో సభ్యులు తీర్మానించారు.కార్యక్రమంలో కమిషనర్ వీరారెడ్డి,వైస్ చైర్మన్ రెడ్డ్యానాయక్,కౌన్సిలర్లు మహేష్,ధనలక్ష్మి, రాజశేఖర్,సాయిరెడ్డి,శైలజ, బాల్‌రెడ్డి, వెంకటేశ్‌గౌడ్, హరిప్రసాద్‌రావు,లక్ష్మి, శ్రీలత,రవీందర్‌గౌడ్,సరిత, పోచమ్మ, సుధాలక్ష్మి,మమత,కోఆప్షన్‌సభ్యుడు శంకర్,అక్రమ్ అలీ,అధికారులు ఉన్నారు.

## ఆర్వీలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఆర్వీలు

**మల్కాజిగిరి, డిసెంబర్ 19:** ఆర్వీలకు ఉద్యోగ భద్రత కల్పించి, జీతాలు పెంచాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ మెప్మా రిసోర్స్ పర్సన్స్ యూనియన్(సీఐటీయూ) అల్వాల్ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఆర్వీలకు జీఓ 60ప్రకారం జీతాలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. రాష్ట్రంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో ఆర్వీలుగా పనిచేస్తున్న మహిళలకు ప్రభుత్వం న్యాయం చేసే వరకు పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సునీత, సంగీత, పార్వతి, రుక్మిణి, రేవతి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## పార్కును అభివృద్ధి చేసిన యువకుడికి ఎమ్మెల్యే సన్మానం

**రామంతాపూర్,డిసెంబర్ 19:** తన సొంత డబ్బులు రూ.2 లక్షలు ఖర్చు పెట్టి రామంతాపూర్ బృందావన్ పార్కును అభివృద్ధి చేసిన గౌతం అనే యువకున్ని గురువారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గంధం నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 19:** ఘట్‌కేసర్ పట్టణంలో పైఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని పట్టణ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష గురువారంతో 19వ రోజుకు చేరింది. దీక్షలో మాజీ వార్డు మెంబర్ కుతాడి సతీష్, చిన్న యాదవ్, లక్ష్మయ్య, బాలకృష్ణ పాల్గొన్నారు. వారికి జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్, సహకార సంఘం డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి పూలమాల వేసి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎం డీ సిరాజ్, జేఏసీ సభ్యులు బచ్చు ప్రమోద్ గుప్తా, నగేష్ గుప్తా, కమలాకర్, పల్లె విజయ్ కుమార్ గౌడ్, డాక్టర్ జంగయ్య, నాయకులు జ్ఞానేశ్వర్, విష్ణువర్ధన్ రెడ్డి, అంజయ్య చారి, సాయికుమార్, రఘు తదితరులు పాల్గొన్నారు.

దీక్షలో పాల్గొన్న వారికి సంఘీభావం తెలుపుతున్న మాధవరెడ్డి, శ్రీనివాస్ గౌడ్

## నాగారం,ఘట్‌కేసర్‌కు చేంజ్ మేకర్స్ అవార్డు

**ఘట్‌కేసర్ రూరల్/మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్ 19:** స్వచ్ఛ కార్యక్రమాలు, సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్‌లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఘట్‌కేసర్,నాగారం మున్సిపాలిటీలకు చేంజ్ మేకర్స్ అవార్డు వచ్చింది. 2021 నుంచి 2024 వరకు స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా స్వచ్ఛత కార్యక్రమాలు, స్వచ్ఛ సర్వేక్షన్‌లో మెరుగైన ప్రదర్శన, చెత్తతో నూతన వస్తువులు తయారు, కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహించటంతో ఈ అవార్డు దక్కింది. సీఎస్ఈ, ఎమ్ఓహెచ్‌యుఏ సంస్థలు సంయుక్తంగా ఢిల్లీలోని సిల్వర్ హూక్ హాల్‌లో ఏర్పాటు చేసిన చేంజ్ మేకర్స్ కార్యక్రమంలో సీఎస్ఈ డైరెక్టర్ డాక్టర్ సునీత చేతుల మీదుగా ఈ అవార్డును ఘట్‌కేసర్ మున్సిపల్ స్వచ్ఛసర్వేక్షన్ ఇన్‌చార్జి పి,యోగిశ్వర్, నాగారం మున్సిపాలిటీ మున్సిపాలిటీ పర్యావరణ ఇంజినీర్ కే.ప్రశాంత్ అవార్డును అందుకున్నారు. మున్సిపాలిటీకి అవార్డు రావటం పట్ల చైర్‌పర్సన్ పావనీజంగయ్య యాదవ్, చైర్మన్ చంద్రారెడ్డి అభినందించారు.

ఢిల్లీలో అవార్డులు అందుకుంటున్న ఇంజినీర్ కే.ప్రశాంత్,ఇన్‌చార్జి పి,యోగిశ్వర్

## నాగారాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తాం

నాగారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు అన్నపూర్ణ ఎన్‌క్లేవ్, శశసాయి ఎన్‌క్లేవ్‌లో రూ. 15 లక్షలతో చేపట్టిన సిమెంట్ రోడ్డు, అంతర్గత మురికి కాలువ పనులకు చైర్మన్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్, కౌన్సిలర్ అన్నంరాజు లావణ్య, నాయకులు ఉన్నారు.

## మాలమహానాడు నేతల ముందస్తు అరెస్ట్

మాలమహానాడు నేతలను అరెస్టు చేసి శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌కు తరలించిన దృశ్యం

**శామీర్‌పేట, డిసెంబర్ 19:** మాల మహానాడు రాష్ట్ర అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంతో పోలీసులు గురువారం తెల్లవారు జామున మాల మహానాడు నేతలను ముందస్తు అరెస్ట్ చేశారు. ఉమ్మడి శామీర్‌పేట మండలంలోని మాల మహానాడు శామీర్‌పేట మండల అధ్యక్షుడు బోమ్మెర్ల నాగరాజు, దళితసేనా మండల ప్రధాన కార్యదర్శి బాలేశ్, జిల్లా అధ్యక్షుడు కందుల శ్రీనివాస్‌ను శామీర్‌పేట పోలీసులు, మూడుచింతలపల్లి మండలం అధ్య క్షుడు బాబు, లాల్‌గడి మలక్‌పేట గ్రామ అధ్యక్షుడు కైర బాబులను జీనోమ్‌వ్యాలీ పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు. విషయం తెలుసుకున్న మాలమహానాడు నేతలు పోలీస్ స్టేషన్‌లో సాంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐల హారిక, పర శురామ్‌నాయక్, మాల మహానాడు కనకల సుధాకర్, కాళిదాస్, భారత్, ప్రకాశ్, బుర్క వెంకటేశ్, కనుకుల రాజశేఖర్, కూర నరేశ్, నరేశ్ పాల్గొన్నారు.

## వర్క్‌షాప్‌లతో విద్యార్థులకు ఎంతో ఉపయోగం

గురుకుల డిగ్రీ కళాశాలలో బడ్జెట్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం.

**శామీర్‌పేట, డిసెంబర్ 19:** వర్క్‌షాప్‌లు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతాయని అధ్యాపకులు అన్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగద్గిరిగుట్ట(శామీర్‌పేట)లో గురువారం కామర్స్ డిపార్ట్‌మెంట్ మనీట్రయల్-ప్రభుత్వ ఆదాయంపై వివరణ అనే అంశంపై వన్ డే వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కామర్స్ డిపార్ట్‌మెంట్ హెడ్ వైడీ.రాజ్యలక్ష్మి, కామర్స్ లెక్చరర్ పి.అనుపమ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ గవర్నమెంట్ బడ్జెట్‌ను వివరించడంతో పాటు డైరెక్ట్ అండ్ ఇన్‌డైరెక్ట్ టాక్స్‌లను వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చేత, అకాడమిక్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.ప్రవంతి, అధ్యాపకులు ఇందిరాప్రసాద్, ధరవేణి, రాధిక, సంధ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## బొడ్రాయికి పూజ

**శామీర్‌పేట, డిసెంబర్ 19:** శామీర్‌పేట గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠించి రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా గురువారం బొడ్రాయికి గ్రామస్తులు పూజలు నిర్వహించారు. కట్టమైసమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు గడియారం మురళీధర్‌శర్మ, వేద పండితులు మంత్రోచ్ఛరణల మధ్య గణపతి హోమం, బొడ్రాయి అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కట్టమైసమ్మ ఆలయ కమిటీ పాలకవర్గం, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలి

మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పస్య పద్మ.

**శామీర్‌పేట, డిసెంబర్ 19:** రైతు వ్యతిరేక చట్టాలను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకునేంత వరకు రాష్ట్ర రైతు సంఘం పోరాటం ఆగదని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పస్య పద్మ అన్నారు. రాష్ట్ర రైతు సంఘం జిల్లా మూడో మహాసభలు శామీర్‌పేట మినీ స్టేడియంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పాలిట శాపంగా మారాయన్నారు. రైతులు వ్యతిరేక చట్టాలను కేంద్రం వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. అదే విధంగా రుణమాఫీ పూర్తి కాని రైతులు అనేక మంది ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రైతుబంధు ఊసే లేదని ధ్వజమెత్తిన ఆమె కౌలు రైతులకు రైతుబంధు, రైతు బీమా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సన్న వడ్లతో పాటు దొడ్డు వడ్లకు రూ.500లు బోనస్ చెల్లించాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, బ్యాంకుల రుణాలు ఇవ్వాలన్నారు. పెండింగ్‌లో ఉన్న సాదా బైనామాలు క్రమబద్ధీకరణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు సాయిలుగౌడ్, రాములుగౌడ్, చంద్రయ్య, వెంకటేశ్, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

### నూతన కమిటీ ఎన్నిక

జిల్లా నూతన గౌరవ అధ్యక్షుడిగా సామల వెంకట్‌రెడ్డి, అధ్యక్షుడు డి.జంగయ్య, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, డీసీ.సాయిలుగౌడ్, ఉప్పలయ్య, కార్యనిర్వాహక అధ్యక్షుడు డీజీ.నరేందర్‌ప్రసాద్, ప్రధాన కార్యదర్శి నర్సింహ, సహాయ కార్యదర్శి మాచర్ల కనకయ్య, కోశాధికారి పి.చంద్రయ్య, కార్య వర్గ సభ్యులుగా చీర్ల దర్శన్, బి.రాజిరెడ్డి, చీర్ల కౌసల్య, ఎస్.కమలమ్మ, ఫతే మహమ్మద్, అనిత, ఆర్.వెంకటేశ్, ఎల్లయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.

## నష్టపరిహారం చెల్లించాకే స్థలాలు తీసుకోవాలి

ఘట్‌కేసర్‌లో నిరసన తెలుపుతున్న భూ బాధితులు

**ఘట్‌కేసర్ రూరల్,డిసెంబర్ 19:** ఘట్‌కేసర్‌లో నిర్మించను న్న బ్రిడ్జి నిర్మాణంలో స్థలాలు కోల్పోయిన బాధితులకు 2013 నోటిఫికేషన్ జారీ చేసి దానికి అనుగుణంగా నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తు భూ బాధితులు గురువారం నిరసన తెలిపారు. ఘట్‌కేసర్ పట్టణంలో రోడ్డు విస్తరణలో భాగంగా 2012 లో నోటిఫికేషన్ జారీ చేసి నష్టపోయిన భూముల విలువ కన్న తక్కువ ఇవ్వటంతో డబ్బులు తీసుకోకుండా నిరాకరించినట్లు పేర్కొన్నారు. ఈ విషయమై కోర్టును ఆశ్రయించగా జారీ చేసిన నోటిఫికేషన్‌ను రద్దు చేసి నూతన నోటిఫికేషన్ జారీ చేసి దానికి అనుగుణంగా నష్టపరిహారం చెల్లించాలని ఆదేశాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి భూ బాధితులకు నష్టం కలిగించారని ఆరోపించారు. నష్టపరిహారం చెల్లించకుండానే కూల్చివేతలకు సిద్ధం అయ్యారని పేర్కొన్నారు. 2013 నోటిఫికేషన్ జారీ చేసి దానికి అనుగుణంగా నష్టపరిహారం చెల్లించిన తర్వాతనే తమ స్థలాలను స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూబాధితులు రాజలింగం, లక్ష్మీనారాయణ, రమేశ్, సాం బశివ రెడ్డి, మధుసూదన్ రెడ్డి,దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పౌష్టికాహారం ఇవ్వాలి

**జవహర్‌నగర్,డిసెంబర్ 19:** పాఠశాల విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందజేయాలని, లేనిపక్షంలో సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని మేయర్ శాంతి హెచ్చరించారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని ప్రభుత్వ పాఠశాలలను మేయర్ శాంతి ఆధ్వర్యంలో సందర్శించి భోజనాలను పరిశీలించారు. అనంతరం భోజనాలు ఎలా పెడుతున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపల్ అజామోహినుద్దీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న మేయర్ శాంతికోటేష్‌గౌడ్

## నేడు డయల్ యువర్ డీఎం

డీఎం కే. కవిత

**బోడుప్పల్, డిసెంబర్ 19:** ఆర్టీసీ చెంగిచెర్ల డిపో పరిధిలోని ప్రయాణికుల సమస్యల పరిష్కారానికి గాను శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే. కవిత తెలిపారు. డిపో పరిధిలోని పలు రూట్ల లో ప్రయాణికులు ఎదుర్కొంటున్నసమస్యలతో పాటు సలహాలు, సూచనలు తెలుసుకునేందుకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రయాణికులు శుక్రవారం సాయంత్రం 4 నుంచి 5 గంటల మధ్య డిపో మేనేజర్ సెల్ నం బర్ 7893088433ను సంప్రదించాలని ఆమె కోరారు.

## యువత మత్తుకు దూరంగా ఉండాలి

**జవహర్‌నగర్, డిసెంబర్ 19:** యువత మత్తు పదార్థాలకు అలవాటుకు దూరంగా ఉండాలని మాజీ సర్పంచ్ శంకర్‌గౌడ్ సూచించారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ ప్రధాన చౌరస్తాలో గురువారం క్రాంతి కళాబృందం వ్యవస్థాపకుడు వెంకటాచారి ఆధ్వర్యంలో 'మత్తును పారదోలి..ఎంజాయ్ చేద్దా రండి' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు నిహారికగౌడ్, వేణు, నాయకులు శ్రీకాంత్‌యాదవ్, రమేష్‌చారి, శ్రీనివాస్, తిరుపతి, బాలు, బబ్లూ, శ్రావణ్, ఉమా మహేశ్, బాల్‌రెడ్డి, ఎస్‌కే మీరా, శివబాబు, షేఖ్‌షావలి పాల్గొన్నారు.

## అంబేద్కర్‌పై అమిత్‌షా వ్యాఖ్యలు దుర్మార్గం

**జవహర్‌నగర్, డిసెంబర్ 19:** బాబాసాహెబ్ అంబేద్కర్‌పై పార్లమెంట్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని, ఆ మాటలను వెంటనే వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్ డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో అంబేద్కర్‌పై అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ జవహర్‌నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్ ఆధ్వర్యంలో కార్పొరేషన్‌లోని ప్రధాన చౌరస్తాలో గురువారం అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు.

## భవిష్యత్ తరాలకు ఉపయోగం పీబీఎల్

**ఘట్‌కేసర్,డిసెంబర్19:** ప్రాజెక్టు బేస్డ్ లెర్నింగ్ (పీబీఎల్) భవిష్యత్ తరాలకు ఉపయోగకరంగా ఉంటుందని స్టార్టప్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు,ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ జేపి చౌదరి అన్నారు. పోచారం మున్సిపాలిటీ వెంకటాపురంలోని అనురాగ్ యూనివర్సిటీలో గురువారం ప్రాజెక్టు బేస్డ్ లెర్నింగ్‌పై ప్రాంతీయ సదస్సు ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమం పరిశోధకులను, విద్యావేత్తలను ఒకచోట చేరుస్తుందని తెలిపారు.ఇది విద్యార్థులను వాస్తవ ప్రపంచ దృశ్యాల్లో నిమగ్నం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులను చురుకైన సమస్య పరిష్కృతులుగా తయారు చేస్తుందని అన్నారు. పీబీఎల్ ప్రపంచ వ్యాప్తంగా ప్రాముఖ్యతను పొందుతూ, 30దేశాల్లో అమలు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.యూనివర్సిటీ ప్రతినిధులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

అనురాగ్ యూనివర్సిటీలో పీబీఎల్ ప్రాంతీయ సదస్సును ప్రారంభిస్తున్న జేపి చౌదరి

## కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలి

సమావేశంలో పాల్గొన్న ట్రాన్స్‌పోర్ట్ వెల్ఫేర్ ఫెడరేషన్ యూనియన్ జిల్లా బాధ్యులు బంగారు నర్సింగ్ రావు, సబిత తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 19:** కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలని ఆల్ ఇండియా ట్రాన్స్‌పోర్ట్ వెల్ఫేర్ ఫెడరేషన్ యూనియన్ జిల్లా బాధ్యులు బంగారు నర్సింగ్ రావు పిలుపునిచ్చారు. ఘట్‌కేసర్ పట్టణంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో జై గట్టు మైసమ్మ తల్లి ట్రాలీ ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం మండల సీఐటీయూ సీనియర్ నాయకురాలు ఎన్.సబిత అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో ట్రాలీ, డీసీఎం మొదలగు వాహనాల డ్రైవర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. కేరళ మాదిరిగా ప్రభుత్వమే యాప్స్ తీసుకురావాలని, చలాన్ల భారాలు తగ్గించాలని, పార్కింగ్ స్థలాలు కేటాయించాలని, అర్హులైన వారందరికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను ఇవ్వాలని, ట్రాన్స్‌పోర్ట్ రంగం కార్మికుల సమస్యలపై రాష్ట్ర అసెంబ్లీతో పాటు పార్లమెంట్‌లో సమగ్రమైన చర్చ జరుపాలన్నార